జీడిగుంట రామచంద్రమూర్తి

# అందరి బతుకూ అందులోనే!

**ఆలోచనలు గుర్నాథాన్ని అసహనపరుస్తున్నాయి....ఏ ఫైలు తీసినా అందులో – ఆటోరిక్షాలోంచి దిగుతున్న అనూరాధా, ఆ అబ్బాయీ కనిపించసాగేరు. మనసులో తిరుగాడుతున్న కండచీమ అతన్ని ప్రశాంతంగా వుండనీయటంలేదు.... ఫ్యాను తిరుగుతున్నా – చెమట్లు**

"హలో!"

పిలుపువిని వెనక్కి తిరిగిచూసింది అనూరాధ.

"ఏమిటా హడావిడి? నేనూ వస్తున్నాను!" గబగబావచ్చి ఆమెను కలుసుకున్నాడతను.

ఇద్దరూ నెమ్మదిగా నడుస్తున్నారు.

"మనిద్దరంకలసి సినిమాకువెళ్ళి చాలా కాలంఅయింది!" కొన్ని అడుగుల తర్వాత అన్నాడతను.

బదులుచెప్పలేదుకానీ, ఓరకంట అతనివైపు చూసింది అనూరాధ....

చాలారోజుల క్రితం...

అతనితో తాను సినిమాకు వెళ్ళినప్పుడు. ఇద్దరూ పక్కపక్కనే కూర్చున్నప్పుడు-ఉండి ఉండి అతని భుజాలు తన భుజాల్ని తాకినప్పుడు—అతని చేతివేళ్ళు తన అరచేతిలో అర్థంకాని అక్షరాలు రాసినప్పుడు—తన నరాల్లో నెత్తురు గోరువెచ్చనయినప్పుడు అప్పుడు తెర మీద బొమ్మలు కనిపించనంత మైకమేదో కళ్ళల్లోనిండిపోయిన సంఘటన గుర్తుకొచ్చింది కాబోలు-ఇప్పుడు ఆమె చూసిన ఓరచూపులు సిగ్గుతోనిండివున్నాయి.

"అమరావతిలో మంచి ఇంగ్లీషు పిక్చరొచ్చింది...రేపు చూద్దామా?" ఆశగా అడిగేడతను మళ్ళీ.

"అమ్మో! అక్కడే మానాన్నగారి ఆఫీసు! మనంకనక ఆయనకంటపడితే ఇంకేమన్నా వుందా?"

"రేపు ఆదివారమేగా! మీఫాదర్‌కి ఆఫీసుండదు!" సలహా ఇచ్చేడతను.

ఆలోచనలోపడింది అనూరాధ

"ఇవాళే అడ్వాన్సు బుకింగ్‌లో టిక్కట్లు తీసుకుంటాను. రేపు మీ కాలనీదగ్గర బస్‌స్టాప్‌కి రెండయ్యేసరికల్లా వస్తాను. ఆసమయానికి నువ్వక్కడికి వస్తే-ఇద్దరం ఆటోలో వెళ్ళిపోవచ్చు!" ఉత్సాహంగా అన్నాడు.

"ఎలా? ఇంట్లో ఏంచెప్పాలి? ఆదివారం కాలేజీవుండదు. పైగా వచ్చేనెలలోనే పరీక్షలు....ఇపుడు సినిమాకు అసలేపంపరు."

"పోనీ ప్రయివేటు క్లాసుకు పంపుతారుగా?"

"అంటే......?!" అర్థంకాలేదు అనూరాధకు.

"ఏముందీ? సింపుల్! ప్రయివేటుక్లాసుందని చెప్పివస్తేసరి!"

"అమ్మో! అబద్ధమనితెలిస్తే" ఖంగారుపడింది.

"లాభంలేదు.... ఇంకనువ్ జీవితంలో సుఖపడలేవు! అయినా చెప్పేవరకే భయం........ చెప్పేస్తే ఆతర్వాత ఏభయమూవుండదు.... భయంవదిలేసి ఒక్కఅబద్ధం నువ్ చెప్పగలిగితే-ఆతర్వాత వందలకొద్దీ అబద్ధాలు అవలీలగా చెప్పచ్చు- అసలు ఎక్కడైతే ప్రేమ వుండదో అక్కడ అబద్ధంకూడా వుంటుందన్నాడు షేక్స్‌పియర్"

"నీతోనా?" నవ్వేసింది అనూరాధ.......

అతనూ వరసకలిపేడు.

అంతలో బస్‌స్టాప్ వచ్చేసింది.

"ఓకే! రేపు రెండున్నరకు మరచిపోవుగా!" హెచ్చరించి బస్ ఎక్కేశాడతను.

* * *

మధ్యాహ్నం రెండున్నరకి, కృష్ణాహోటల్లో కాఫీతాగి-బయటకొచ్చి 'పాన్' కట్టించుకుంటున్న గుర్నాథానికి-కనుచూపుమేరలో—అమరావతి థియేటర్‌దగ్గర ఆటోదిగుతున్న అనూరాధ కనిపించింది.

ఆశ్చర్యపోతూ మరికొన్నిక్షణాలు అటువైపే చూసేడు.

ఆటోలోంచి అనూరాధ వెనకాల మరో అబ్బాయికూడా దిగేడు. పొడుగ్గా బాగా అందంగా కనిపించేడు, కానీ తానెప్పుడూ అతన్ని చూడలేదు.

ఎవరో అతను....ఎవరయి ఉంటారు?....

అనూరాధ ఎప్పుడూ-తనకు తెలిసినంత వరకూ-శ్యామలతో కలిసే సినిమాకు వెడుతుంది....మరి ఇప్పుడు ఎవడో కుర్రాడితో వచ్చిందేమిటి?

పైగా ఇంగ్లీషు సినిమాకు!!


చిన్నపాటి అనుమానంఎదో కండచీమలా గుర్నాథం మనసుచుట్టూ తిరగటం మొదలెట్టింది.

"ఇదిగో సార్ పాను! కిళ్ళీకొట్టు ఆసామి పిలవటంతో గుర్నాథం ఆలోచనల్నీ—దృష్టినీ మరల్చుకున్నాడు. గబగబా కిళ్ళీ తీసుకుని-అంతకంటే గబగబా దాన్ని నములుతూ—వడివడిగా ఆఫీసుకు చేరుకున్నాడు.

కుర్చీలోకూర్చున్నాడన్న మాటేగానీ-ఏ పనీ చేయాలనిపించలేదు గుర్నాథానికి.

"అసలు ఆఫీసుకి రాకపోయినా బాగుండిపోయేది!" అనుకున్నాడు. ఆదివారం అయితే ప్రశాంతంగా వుంటుంది కనక—పెండింగ్ వర్క్ ఫినిష్ చేసుకోవచ్చునని-తీరుబడిగా భోంచేసి పన్నెండింటికి వచ్చేడు.

"వస్తే వచ్చేను ...కృష్ణా హోటల్‌కి



రాకుండా వుండాల్సింది!" అనుకున్నాడు మళ్ళీ.

ప్రతిరోజూ ఆఫీసుకి వచ్చేటప్పుడు శ్యామల టిఫిన్ తయారుచేసి ఇస్తూంటుంది .... కాని ఆరోజు ఆలస్యంగా భోంచేయటంవల్ల తాను టిఫిన్ తెచ్చుకోలేదు.

ఆలోచనలు గుర్నాధాన్ని అపహానపరుస్తున్నాయి....ఏ ఫైలు తీసినా అందులో-ఆటోరిక్షాలోంచి దిగుతున్న అనూరాధా. ఆ అబ్బాయీ కనిపించసాగేరు. మనసులో తిరుగాడుతున్న కండచీమ అతన్ని ప్రశాంతంగా వుండనీయటంలేదు ... పైన ఫ్యాను తిరుగుతున్నా—ముచ్చెమటలు పోస్తున్నాయి....

ఇక అక్కడ వుండలేక, ఫైల్సు కట్టకట్టి పారేసి-ఇంటికి చేరుకున్నాడు గుర్నాధం.

"ఎప్పటిలా ఇవేళకూడా ఆరయ్యేదాకా రారనుకున్నాను ....నయమే! .... పెంద్రాళే వచ్చేశారు....సినీమాకి వెడదామా?" లోపలకు వచ్చి వాలుకుర్చీలో కూర్చున్న భర్తకి మంచి నీళ్ళు అందిస్తూ అడిగింది శ్యామల....

అదేం వినిపించుకోలేదు గుర్నాధం.

"అమ్మాయేదీ?" గడగడా నీళ్ళుతాగేసి అడిగేడు.

"కాలేజీకి వెళ్ళింది!"—చెప్పింది శ్యామల.

గుర్నాధం మనసులో తిరుగుతున్న కండచీమ చివుక్కుమని కరచినట్లనిపించి-ఉలిక్కిపడ్డాడు.

"ఇవేళ ఆదివారం!....కాలేజీ ఏమిటీ?" తన ఉలికిపాటు కనిపించనీయకుండా సర్దుకుంటూ అడిగేడు.

"వాళ్ళ తెలుగు లెక్చరర్ ప్రయివేటుక్లాసు పెట్టేరట" బదులుచెప్పి వంటింట్లోకి వెళ్ళిపోయింది శ్యామల.

ఎవరేం చెప్పినా ఇట్టే నమ్మేస్తుంది శ్యామల..ఆ మాటకొస్తే తనూ నమ్ముతాడు.... కానీ ఆ చెప్పింది అబద్ధమని తర్వాత తెలిస్తే సహించలేడు. ఒంట్లో నెత్తురు ఉడికిపోయింది.

అయినా ఆవేశాన్ని తనలోనే దాచుకున్నాడు గుర్నాథం.

సాయంత్రం ఆరవుతూండగా అనూరాధ ఇంటికొచ్చింది....

"ఎక్కడికెళ్లేవ్?"—ఆమె హాల్లోకి అడుగు పెట్టగానే—అడిగేడు గుర్నాధం.

"ఇవాళ మా తెలుగు లెక్చరర్ ప్రయివేట్ క్లాస్ పెట్టేరు నాన్నా!....పరీక్షలు దగ్గరకొచ్చేశాయిగదా....సిలబస ఇంకా పూర్తవలేదు.... అందుకని...."

ఇంకా ఏదో చెప్పబోతున్న ఆనురాధ చెంప






సలహా

"ఆడవాళ్ళంతా ఎప్పుడూ నా చుట్టూ తిరగాలని వుంది. ఏంచెయ్యాలి?" అడిగాడు అమర్, కిరణ్‌ని.

"గాజుల వ్యాపారం పెట్టు" సలహా ఇచ్చాడు కిరణ్.

—జి.వి.ఎమ్. ఫణిప్రసాద్
(గోదావరిఖని).

ఛెళ్ళుమనిపించేడు గుర్నాధం.

బిత్తరపోయి చూసింది అనూరాధ.

"అమరావతిలో మేట్నీ చూసొచ్చి—ప్రయివేటు క్లాసని అబద్ధం చెప్తావా?"—గుర్నాధం కళ్ళు నిప్పులు చెరుగుతున్నాయి.

దొరికిపోయాననుకుంది అనూరాధ...తప్పు ఒప్పుకుంటున్నదానిలా, తలవంచుకుని సెలచూపులు చూసింది.

"చూసేందుకు అక్కడేం లేదు!....నావైపు చూసి నిజంచెప్పు!....నీతో సినిమాకి వచ్చిన వాడెవడు?"—గద్దించేడు.

అనూరాధ చెప్పలేదు...భయంగా తండ్రివైపు చూసింది.

"మాట్లాడవే!"-మళ్ళీ చెయ్యెత్తబోయాడు.

"సర్వేశ్వరరావనీ.... మా క్లాసుమేటు!.... సరదాగా సినిమాకివెడదాం రమ్మంటే వెళ్ళేను. అంతే....!"—చెప్పింది అనూరాధ.

"ఓహో! సరదాగా సినిమాకి రమ్మంటే వెళ్ళేనన్నమాట! .... రేపెప్పుడో సరదాగా లాడ్జికి రమ్మంటాడు వెడతావా!" గుర్నాధం కళ్ళల్లో నెత్తురు పేరుకుంటోంది....

అంతవరకూ వంటగది గుమ్మందగ్గర నిలబడి గమనిస్తున్న శ్యామల వాళ్ళ మధ్యకు వచ్చింది.

"ఛ....ఛ! ఏమిటండీ ఆ మాటలు!... మీరే లేనిపోనివి దానికి నేర్పిపెడుతున్నారు.... సరదాగా వెళ్ళానంటోందిగా!.... ఇకముందు అలా వెళ్ళద్దని చెబితే సరిపోయేదానికి—ఆ ఆవేశం ఎందుకు.... దాన్ని కొట్టటం ఎందుకు?...." అనూరాధను దగ్గరకు తీసుకుంది.



### కోతి

"మా అన్నయ్య చాలా కాలం పెళ్ళి చేసుకోకుండా ఆగి, చివరకి ఓ కోతిని కట్టుకున్నాడు" అంది సీత, భర్తరావుతో.

"నాకు మల్లేనా..." అన్నాడు రావు సీరియస్‌గా.

—కె. కొండయ్యశాస్త్రి (ఉయ్యూరు)

"కొట్టటంకాదు! మరోసారి ఇలాంటి అబద్ధాలుచెప్పి, వెధవ్వేషాలువేస్తే నరికి పోగులెడతాను"—ఆవేశాన్ని అణచుకునే ప్రయత్నం చేశాడు గుర్నాధం...

* * *

"నమస్కారం!"—రూంలోకి అడుగుపెడుతూనే-నాలుగు కిలోల నవ్వులు ఒలకపోస్తూ-కల్లమాలిన ఒయ్యారాలు చిలికిస్తూ-ఒడుపుగా ఒంపుసొంపుల్ని ప్రదర్శిస్తూ చేతులు జోడించింది వంకజం

"రా.. కూచో! నీ కోసమే ఎదురుచూస్తున్నాను. అసలు నువ్వు వస్తావో రావో ననుకున్నాను—" సగం కాలిన సిగరెట్టును యాష్‌ట్రేలో నలిపేస్తూ అన్నాడు గుర్నాధం.

"అమ్మో!....మీరు ఫోన్ చేసి పిలవటం నేను రాకపోవటమూనా?... ఇంకేమన్నా వుందా?...అసలు నెలకొకసారైనా ఇలా మీ దగ్గర్నుంచి పిలుపు రాకపోతే నాకు పిచ్చెత్తిపోదూ?—" అతని పక్కనే మంచంమీద కూర్చుంటూ అంది వంకజం.

ఆమె జడలో మల్లెపూలు గుప్పుమని—గుర్నాధం మనసుకి గిలిగింతలు పెట్టేయి....

తట్టుకోలేకపోయాడు.... క్షణం కూడా మరి ఆలస్యం చెయ్యకుండా అక్కడే టీపాయ్ మీద నున్న విస్కీ సీసా చేతిలోకి తీసుకున్నాడు. మూత తీసి, ఓ గ్లాసులో కొంచెం పోసేడు రెండో గ్లాసులో కూడా పోయబోతూంటే-వంకజం వారించింది.

"నాకొద్దు! వాసన వస్తే కష్టం...ఇంటి దగ్గర 'ఆయన' వున్నారు—" గ్లాసు తీసి పక్కన పెట్టింది.

"ఏం? నైట్‌డ్యూటీలు మానేశాడా?—"

"సినీమాహాల్లో ఉద్యోగం చేసేవాడు నైట్‌డ్యూటీలు మానేస్తే ఎలా?... జ్వరం వస్తోంది-రెండ్రోజులు శలవు తీసుకున్నాడు....ఆ హాల్లో పాత సినిమా కనక శలవు దొరికింది!"

"మరైతే ఏం చెప్పి వచ్చావ్?" అడిగేడు గుర్నాధం మళ్ళీ.

"శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు—ఏదో ఒకటి చెప్పాలిగా!"

"అదే ...ఏం చెప్పావని?"—

"సర్కస్‌కి వెళ్తానని చెప్పేను"

"నువ్ తిరిగి వెళ్ళేసరికి ఆలస్యమయితే?"

"మధ్యలో కరెంటు పోయిందంటాను!"

"అబద్ధాలు చెప్పే వాళ్ళంటే నాకు చిరాకు!" అన్నాడు గుర్నాధం గ్లాసులోకి విస్కీ వంపుకుంటూ.

ఆ మాట విని ఫెళ ఫెళా నవ్వేసింది వంకజం.




జీవితం చాలా అపురూపమైనది జీవించండి దర్జాగా

బ్రిల్ క్రీమ్ హెయిర్ డ్రెసింగ్

మీ జీవనశైలికి వన్నె తెస్తుంది.

ఉచితం!

మీ సొంత శైలిని రూపొందించుకోండి.

"హౌ టు లుక్ స్మార్ట్ అండ్ ఫీల్ కాన్ఫిడెంట్" అన్న మా చిన్న పుస్తకం కోసం వ్రాయండి. జాడీ మూత లోపలి కార్క్‌తోపాటు 50 పైసల స్టాంపు జతపరిచి, ఈ క్రింది చిరునామాకు పంపండి.

హెచ్. ఎమ్. ఎమ్. లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ ABW, 1 జై సింగ్ రోడ్, న్యూ ఢిల్లీ-110001

పుస్తకం అందేందుకు, దయచేసి 4 వారాలు వ్యవధి ఇవ్వండి.




OBM/5829 Tel

"ఎందుకా నవ్వు?" అర్థంకాక అడిగేడు.

"ఎందుకా?.... మీ అమాయకత్వానికి!.... నిజం చెబితే పనులు జరిగిపోతాయనుకుంటున్నారా?....'మొగుడుగారూ, మొగుడుగారూ—వలావా కంపెనీలో మేనేజరుగా పనిచేస్తున్న గుర్నాథంగారు—కాలక్షేపానికి నన్ను లాడ్జికి రమ్మన్నారూ—ఆయనతో 'కృష్ణారామా' అనుకుని ఓ గంటలో తిరిగి వచ్చేస్తానూ—మీరు హాయిగా అన్నం తినేసి బుద్ధిగా నిద్రపొండీ—" అని మా ఆయనతో చెబితే ఏమవుతుందో ఊహించండి!—" అంది పంకజం.

ఏమవుతుందో ఊహించేటంత వ్యవధి తీసుకోకుండా వెంటనే అన్నాడు గుర్నాథం—

"ఏమో! అబద్ధాన్ని నేను సహించలేను. నిన్న మా అమ్మాయి కూడా ఇలాగే—ప్రయివేటు క్లాసుకి వెళ్తానని చెప్పి బోయ్ ఫ్రెండుతో సినిమాకి వెళ్ళింది.... దానిఖర్మకొద్దీ అది నా కంటపడింది.... నాలుగు చివాట్లేశాను. అయినా అప్పటినించీ నా మనసంతా చికాకయిపోయింది. అందుకే ఇవాళ ఈ హోటల్లో రూమ్ బుక్ చేసి—నీకు కబురు పెట్టేను!"

"నిజమేమిటో తెలిసేదాకా ఎంతటి అబద్ధమైనా నిప్పులాగే బతుకుతుంది.. అంతవరకూ ఎందుకూ?.... ఇంట్లో నేను ఎన్నిసార్లు అబద్ధాలు చెప్పి మీ దగ్గరకు రావటం లేదూ?.... అవసరమైతే మీరు మాత్రం అబద్ధాలు చెప్పరా?—" సూటిగానే ప్రశ్నించింది పంకజం.

వెంటనే బదులు చెప్పలేదు గుర్నాథం.... గ్లాసులో వున్న మందుతో ఓ సారి గొంతు తడుపుకుని—మరో సిగరెట్టు ముట్టించుకున్నాడు.... ఆ తర్వాత మరి కొంతసేపటికి పంకజం—ఆ హోటల్ రూంలోంచి బయటకొచ్చి—ఇంటికి ఆటో మాట్లాడుకుంది....

* * *

"ఇవాళ ఇంత ఆలస్యమెందే?—" గదిలోకి వచ్చి బట్టలు మార్చుకుంటున్న గుర్నాథానికి మంచినీళ్ళ గ్లాసు అందిస్తూ అడిగింది శ్యామల.

"ఎంతాలస్యమయిందీ?" చిరాకుపడ్డాడు గుర్నాథం.

"రోజూ ఆరయ్యేసరికి వచ్చేవారు.... ఇవాళ పదకొండయినా రాకపోయేసరికి ...."— ఆగిపోయింది.

"ఊ!.... ఆగిపోయావేం?.... అడుగు!" విసురుగా గ్లాసు అందుకున్నాడు.

"ఆఫీసులో పని ఎక్కువైందేమోననీ...."

"అవును! ఆ మాట విన్నవే చెప్పేను!—ప్రతిసారీ సంజాయిషీ యిచ్చుకోవాలా?—" అంటూ తువ్వాలు భుజంమీద వేసుకుని విసురుగా బాత్‌రూం వైపు నడిచేడు గుర్నాథం! *



ఆర్టీసి

"ఆర్.టి.సి. అంటే ఏమిట్రా?" అడిగాడు మధు రవిని.

"రఫ్ అండ్ టఫ్ కారియర్" చెప్పాడు రవి.

—వి. ఎ. రాజు (అముదాలవలస)


# పెళ్లి ప్రయత్నంలో వున్నవారికి శుభవార్త!

అబ్బాయిలకు.........

... ఈడు జోడైన, చూడ ముచ్చటైన జంట అని— అందరూ మెచ్చే సంబంధానికి మాతో సంప్రదించండి.

అలాగే అమ్మాయిలు డాక్టరో, ఇంజనీరో, బ్యాంక్ ఉద్యోగో, వ్యాపారస్తుడో కావాలనే అనుకున్నారు. అలా అనుకునే సంబంధాలు వెతుకుచున్నారు. ఉహూం.... మీ కేవీ నచ్చలా!

శ్రీమంతులు/పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్థులు/వృత్తి/వ్యవసాయము, గవర్నమెంట్, ప్రైవేట్ ఉద్యోగస్తులు/లెక్చరర్స్/డాక్టర్లు/ఇంజనీర్లు/సి.ఎ.,/ఎం.బి.ఎ.,/గౌరవ మర్యాదలు గల కుటుంబాలకు చెందిన అమ్మాయిల అబ్బాయిల వివరములు..........

అందుకే మీలో ఒకరుగా, మీ వారందరికీ నచ్చేవిధంగా కాబోయే వధూవరుల వివరాలను సేకరించి పరిచయం చేస్తున్నాం. పూర్తి వివరాలతో, మీకు ఎటువంటి సంబంధం కావాలో తెలియజేస్తూ మాతో సంప్రదించండి.

ఉత్తర ప్రత్యుత్తరాలకు, ఆఫీసు ఖర్చులకు రూ॥ 25/- మనియార్డరు చేయండి.

ఆర్గనైజర్ : లక్ష్మి కేశవ్
పెండ్లి సంబంధాల ఆఫీసు
బాలాజీ భవన్,
తిలోత్తమ హోటల్ వద్ద (ఆర్.టి.సి. బస్‌స్టాండ్)
విజయవాడ- 520002